





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
అక్టోబర్ 19, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# బంద్ సంపూర్ణం

## బీసీ జేఏసీ పిలుపునకు రాష్ట్రమంతటా మద్దతు

- బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న రాజకీయ పార్టీలు
- మద్దతుగా ప్రజా సంఘాలు, కుల సంఘాలు
- రోడ్డెక్కని బస్సులు...స్తంభించిన రవాణా వ్యవస్థ
- ముందస్తుగా సెలవు ప్రకటించిన ప్రైవేటు విద్యా సంస్థలు
- చాలాచోట్ల స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు
- అన్ని పక్షాల మద్దతుతో ప్రశాంతంగా బంద్



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ వెనుకబడిన తరగతుల ఐక్య కార్యాచరణ సమితి (బీసీ జేఏసీ) శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు ఈ బంద్‌లో పాల్గొనడంతో జనజీవనం స్తంభించింది. ఎక్కడా హింసాత్మక ఘటనలు లేకుండా బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రైవేటు విద్యా సంస్థలు ముందస్తుగా సెలవు ప్రకటించగా... వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ప్రకటించారు. తెల్లవారుజాము నుంచే బీసీ జేఏసీ నేతలు, పార్టీల నాయకులు బస్సు డిపోలు, బస్‌స్టాండ్‌ల ఎదుట బైఠాయించారు. అన్ని జిల్లాల్లోనూ నాయకులు బంద్ విజయవంతానికి సహకరించారు. దీంతో ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని బస్‌డిపోల వద్ద నిరసన కార్యక్రమాలతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు కొనసాగినప్పటికీ... బస్సులు లేకపోవడంతో విద్యార్థులు హాజరు కాలేదు. మరోవైపు

# ఉద్యోగులే మా వ్యవస్థ

- 'కొలువుల పండుగ'లో సీఎం రేవంత్
- కలుషితాహారం, రోడ్డు ప్రమాదాలపై విపక్షాలది రాద్ధాంతం..
- ప్రజల చావు కోరుకుని రాజకీయాలు చేస్తున్నాయి
- యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాల అందజేత



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ నేతలు పైశాచికానందంలో మునిగితేలుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కలుషితాహారం, రోడ్డు ప్రమాదాలు, ఇతర ఘటనలు జరిగిన వెంటనే అక్కడ వాలిపోయి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి ఘటనలు జరగకుండా అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. శనివారం శిల్పకళావేదికలో జరిగిన కొలువుల పండుగ కార్యక్రమానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరై గ్రూప్%-%2 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం కొత్తగా ఉద్యోగాలు పొందినవారిని ఉద్దేశించి మాట్లాడారు.

### నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండాలి

అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు నిరుద్యోగుల గురించి ఆలోచించలేదని సీఎం విమర్శించారు. 'వాళ్ల (గత పాలకులు) కుటుంబంలో ఖాళీగా ఉన్నవారికి ఉద్యోగాలు (పదవులు) ఇచ్చారు. కరీంనగర్ ఎంపీగా ఓడిన వ్యక్తికి రెండు నెలల్లో, నిజామాబాద్ ఎంపీగా ఓడిన బిడ్డకు రోజుల వ్యవధిలోనే కొలువులు ఇచ్చారు. కానీ, రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న వాళ్లను నిలువునా ముంచారు. మా ప్రభుత్వం

# పాక్ దాడిలో ముగ్గురు క్రికెటర్లు మృతి





# బంద్‌తో ప్రధానికి కనువిప్పు కలగాలి

### ::: మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్: బిసి రిజర్వేషన్ల విషయంలో ఇదే చిత్తశుద్ధితో కేంద్రం వరకు వెళ్దామని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని పార్టీలు అంగీకరించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిసి ఐకాస నిర్వహించిన ధర్నాలో మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి సంఘాల బంద్‌కు అన్ని వర్గాల నుంచి మద్ధతు లభిస్తుందని అన్నారు. ఈ బంద్‌కు ఇతర పార్టీల మద్ధతును స్వాగతిస్తున్నామని తెలిపారు. బిసి రిజర్వేషన్లను తమిళనాడులో అడ్డుకోనప్పుడు తెలంగాణలో అడ్డుకోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్ల అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని ప్రజలకు తెలుసని అన్నారు. కేంద్రం తలుచుకుంటే ఒక్కరోజులో చట్టరూపం దాల్చుతుందని పేర్కొన్నారు. సంపూర్ణ బంద్ వల్ల ప్రధానికి కనువిప్పు కలుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బిసి రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ



హైదరాబాద్: ఏ4 మద్యం దు కాణాల కోసం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తుదారులు శనివారం బారులుతీరారు. ముఖ్యంగా ఏపికి చెందిన మహిళలు దరఖాస్తు చే సుకోవడానికి వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన (సోన్ డి కులానికి) చెందిన ఓ మహిళ ఏకంగా 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోగా, ఇందుకోసం ఆమె రూ.4కోట్ల 50లక్షలు చెల్లించింది. ఎపికి చెందిన (సోన్ డి కులానికి) మహిళ లు ఈ దరఖాస్తుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తమ కులానికి ఎపిలో రిజర్వేషన్ ఉందని, తెలంగాణలో కూడా (సోన్ డి కులానికి) రిజర్వేషన్‌లు కల్పించాలని వారు డిమాండ్ చేశా రు. అందులో భాగంగా తాము కూడా తెలంగాణ లో ఏ4 మద్యం షాపులను ఏర్పాటు చేయడానికి ఈ దరఖాస్తులను దాఖలు చేశామని వారు తెలిపారు. అయితే, వారు డిమాండ్ చేసినట్టుగా ఎపికి చెందిన ఆ కులానికి ఇక్కడ రిజర్వేషన్‌లు వర్తించవని



# నిండు గర్భిణి దారుణ హత్య

## గొడ్డలితో నరికి చంపిన భర్త కుటుంబ సభ్యులు

## కులాంతర వివాహం చేసుకున్నారనే కక్షతో..

దహెగాం అక్టోబరు 18 : తమ ఇంటి వ్యక్తిని కులాంతర వివాహం చేసుకున్న యువతిపై కక్ష పెంచుకున్న కుటుంబం.. దాడికి పాల్పడింది. నిండు గర్భిణి అనే కనికరం కూడా చూపకుండా గొడ్డలితో నరికి చంపింది. ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గెర్రెకు చెందిన శివార్ల సత్తయ్యకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు కుమార్‌కు గతంలోనే వివాహమైంది. చిన్న కొడుకు శేఖర్ వారి ఇంటి ఎదురుగా ఉండే శ్రావణి (21)ని గత ఏడాది కులాంతర వివాహం చేసుకున్నాడు. శేఖర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాగా, శ్రావణిది ఎస్టీ సామాజిక వర్గం. ఈ పెళ్లిని శేఖర్ తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో తీవ్ర స్థాయిలో గొడవలు జరిగాయి. ప్రేమ వివాహం చేసుకున్నప్పటి నుంచి శేఖర్ అత్తగారి ఇంట్లోనే ఉంటున్నాడు. అప్పటి నుంచి ఆ కుటుంబంపై సత్తయ్య కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం శేఖర్‌తోపాటు శ్రావణి తల్లిదండ్రులు వంట చెరుకు కోసం సమీప అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఇంట్లో శ్రావణి మాత్రమే ఉండడాన్ని గమనించిన సత్తయ్య, అతడి పెద్దకుమారుడు కుమార్, పెద్ద కోడలు

# మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ

పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తమ కులానికి ఎపిలో రిజర్వేషన్ ఉందని, తెలంగాణలో కూడా (సోన్ డి కులానికి) రిజర్వేషన్‌లు కల్పించాలని వారు డిమాండ్ చేశా రు. అందులో భాగంగా తాము కూడా తెలంగాణ లో ఏ4 మద్యం షాపులను ఏర్పాటు చేయడానికి ఈ దరఖాస్తులను దాఖలు చేశామని వారు తెలిపారు. అయితే, వారు డిమాండ్ చేసినట్టుగా ఎపికి చెందిన ఆ కులానికి ఇక్కడ రిజర్వేషన్‌లు వర్తించవని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన గౌడ్, ఎస్టీ, ఎస్సీలకే ఏ4 మద్యం షాపుల్లో రిజర్వేషన్‌లు వర్తిస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. శనివారం ఒక్కరోజే సుమారుగా 30వేల దరఖాస్తులు! రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శనివారం వరకు 80 వేల దరఖాస్తులు వచ్చాయి. శనివారం ఒక్కరోజే సుమారుగా 30వేల దరఖాస్తులు వచ్చినట్టుగా ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయగా శుక్రవారం వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. శుక్రవారం ఒక్క రోజే 25 వేల దరఖాస్తులు రాగా, శుక్రవారం సాయంత్రం వరకు 50వేల దరఖాస్తులు ఆబ్కారీ శాఖకు వచ్చాయి. శుక్రవారం వరకు 50 వేల దరఖాస్తులు రాగా శనివారం మరో 30 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. %రాశ్రీంశీ =ఘుం% - తల్లిదండ్రుల బాగోగుల కోసం ప్రత్యేక చట్టం ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును ఎక్సైజ్ శాఖ వసూలు చేస్తోంది. శనివారం నాటికి 80 వేల దరఖాస్తులు రాగా, ప్రభుత్వానికి రూ.2,400 కోట్ల ఆదాయం సమకూరింది. రాష్ట్రంలో మొత్తం 2,620 మద్యం దుకాణాలకు ఈ దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది. ఈనెల 23న మద్యం దుకాణాలకు డ్రా తీయను న్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు రాగా వాటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు వచ్చింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో అప్పట్లో భారీగా దరఖాస్తులు వచ్చాయని ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. %రాశ్రీంశీ =ఘుం% - బిసి బంద్ సంపూర్ణం %రూఎజవతీఅంవఎవత్% హైదరాబాద్‌లో ఓ మద్యం దుకాణానికి ఒకటే దరఖాస్తు ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టుగా తెలిసింది. రిజర్వ్‌డ్ దుకాణాలకు గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టుగా సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి తక్కువగా దరఖాస్తులు వేశారన్న ఆరోపణలు పలు జిల్లాలో చోటుచేసుకున్నాయి. దరఖాస్తుల ఫీజు ఎక్కువగా ఉండడంతో మద్యం వ్యాపారులు ఈసారి ఆచితూచి వ్యవహరిస్తున్నట్టుగా తెలిసింది. సిండికేట్‌లుగా మారి దరఖాస్తులను తక్కువగా వేసినట్టుగా తెలిసింది.

## పాక్ దాడిలో ముగ్గురు క్రికెటర్లు మృతి

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మరోమారు అఫ్ఘనిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై శనివారం వైమానిక దాడులకు దిగింది. ఈ భీకర దాడులలో పలువురు ఉగ్రవాదులు, పౌరులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు యువ క్రికెటర్లు కూ డా ఉన్నారని ది డాన్ పత్రిక తెలిపింది. ఇప్పుడు పాక్, అఫ్గాన్ సేనల మధ్య డోలాయమాన స్థితిలో ఉన్న కాల్పుల విరమణ ఇప్పటి ఈ దాడుల ఘటనతో చతికిలపడింది. పైగా దోహాలో జరగాల్సిన ఇరుపక్షాల శాంతి చర్చలపై నీలినీడలు పర్చుకున్నాయి. తహరీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) బహదూర్ వర్గం పాక్ అఫ్గాన్ సరిహద్దుల్లో ప్రా బల్యం చాటుకునేందుకు యత్నించడంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒక్కరోజు క్రితమే నార్త్ వజరిస్థాన్‌లోని పాక్ సైనిక కేంద్రంపై ఉగ్రవాదులు కాల్పులు, బాంబుల దాడికి దిగారు. %రాశ్రీంశీ =ఘుం% - వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి పవిత్ర సమర్పణ %రూఎజవతీఅంవఎవత్% తాలిబన్ల ఉగ్రసంస్థ దాడికి ప్రతీకారంగా పాక్ సేనలు శనివారం అఫ్గాన్ మారుమూ ల ప్రాంతంలోని ఉర్గన్, బర్మాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలపై వైమానిక దా డులకు దిగాయి. అక్కడ ఉగ్రవాద స్థావరాలను లక్షాలుగా ఎంచుకున్నాయి. ఈ దాడులలో క్రికెటర్లు మృతి చెందారని పత్రిక తెలిపింది. క్రికెటర్ల మృతిని అఫ్గాన్‌స్థాన్ క్రికెట్ బోర్డు నిర్ధారించింది. ముగ్గురు యువ ఆటగాళ్లు కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్‌లు చనిపోయారని ఈ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో తెలిపింది. క్రికెటర్ల మృతికి నిరసనగా తాము మూడు దేశాల టి 201 సీరిస్ క్రికెట్ పోటీని బహిష్కరిస్తున్నట్లు అఫ్గాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. ఈ పోటీలో పాక్ క్రికెట్ జట్టు ప్రధాన పక్షంగా ఉంది నవంబర్ చివరిలో ఈ క్రికెట్ జరగాల్సి ఉంది. జరిగ. ఇప్పటి దాడులతో దోహాలో జరిగే శాంతిచర్చలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని , యథావిధిగా జరుగుతాయని పాక్ తరఫున విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాలిబన్లతో చర్చలు జరుపుతారని ప్రకటన వెలువడింది.

## తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం: కవిత



హైదరాబాద్: దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్.. బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ.. బంద్‌కు మద్దతు తెలపడం చూస్తుంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామ చేసి రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందన్నారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు మద్దతు ప్రకటించిన కవిత.. జాగృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజంగా బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు మోదీ కాళ్లు పట్టుకునైనా రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తదని, ఈ విషయంలో బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే, వారి ఇళ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేపడతామని కవిత అన్నారు. కాగా, కేసీఆర్ మరో రాజకీయ వారసత్వం రాష్ట్ర రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసింది. తాజాగా బీసీ బంద్‌లో కవితతో పాటు ఆమె పెద్ద కుమారుడు ఆదిత్య(21) పాల్గొన్నారు. ప్లకార్డు చేతపట్టి నినాదాలు చేశారు. ఇటీవలే అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఆదిత్యకు రాజకీయాలంటే తల్లికిమాదిరిగానే ఆసక్తి. బీసీల కోసం తనతల్లి చేస్తున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాల్సిన అవసరముందని ఆయన అన్నారు.

## నిండు గర్భిణి దారుణ హత్య

సత్తయ్య కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం శేఖర్‌తోపాటు శ్రావణి తల్లిదండ్రులు వంట చెరుకు కోసం సమీప అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఇంట్లో శ్రావణి మాత్రమే ఉండడాన్ని గమనించిన సత్తయ్య, అతడి పెద్దకుమారుడు కుమార్, పెద్ద కోడలు కవిత.. శ్రావణిపై దాడికి పాల్పడ్డారు. 9 నెలల గర్భిణి అయిన శ్రావణిపై కత్తి, గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శ్రావణి కేకలు విని ఇరుగుపొరుగు వారు కుటుంబ సభ్యులతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. శ్రావణి తండ్రి తలండి చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బంద్ సంపూర్ణం



వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి బంద్ పాటించాలని కోరుతూ వాటి కార్యకలాపాలను అడ్డుకున్నారు. ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి నిరసన తెలిపారు. జనాభా ప్రాతి పదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను షెడ్యూల్ 9లో చేర్చాలని నినదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని పక్షాల మద్దతుతో సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి. అధికార, ప్రతిపక్షాలు అనే తేడా లేకుండా అన్ని పార్టీలు ఈ బంద్‌లో పాల్గొనడం గమనార్హం. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస‌గౌడ్‌తోపాటు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, వందలాది బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. గంగిరెద్దుల విన్యాసాలు, బీసీ ఉద్యమ గీతాలతో ఆటపాటలు, ధూమ్‌ధామ్ నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడతామని పలువురు మంత్రులు నినదించారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్‌తోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్, సాట్స్ చైర్మన్ శివసేనరెడ్డి పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే అన్ని పార్టీలు మద్దతు పలికాయని తెలిపారు. కానీ, బీజేపీ ఇక్కడ రాష్ట్రంలో బీసీలకు మద్దతు అంటూ కేంద్రంలో మాత్రం వ్యతిరేకంగా పనిచేస్తోందని విమర్శించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ఆయన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో నిర్వహించిన బంద్‌లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ముందు బంద్‌లో పాల్గొన్నారు. ఆమె రిజర్వేషన్లపై అసెంబ్లీ ఆమోదించిన బిల్లును తొక్కిపెట్టిన బీజేపీకి జిజిబీసీల పాపం తగులుతుందన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌యాదవ్, ముఠాగోపాల్, గంగుల కమలాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బంద్‌లో పాల్గొన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టి షెడ్యూల్ 9లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందని తెలిసీ కూడా జీవో తీసుకుని ఎన్నిలకు వెళ్లేలా నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయస్థానాలు కొట్టేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని విమర్శించారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన బీసీ బంద్‌లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు కమిషన్లు వేసి ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. దిల్‌సుఖ్‌నగర్ డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమం స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. బస్సులు రోడ్డెక్కకుండా అడ్డుకునేందుకు బీసీ జేఏసీ నేతలు యత్నించగా పోలీసులు వారిని నిలువరించేందుకు చేసిన చర్యలతో తోపులాట చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరన్వహించిన మానవహారంలో కల్వకుంట్ల కవితతోపాటు ఆమె కుమారుడు పాల్గొన్నారు. బంద్‌కు మద్దతుగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. నారాయణగూడ నుంచి కోఠి వరకు జరిగిన ర్యాలీలో సీపీఐ జాతీయ నాయకుడు కె.నారాయణ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, న్యూ డెమోక్రసీ అధికారప్రతినిధి జేవీ చలపతిరావు, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ పి.సంధ్య, పీడీఎస్‌యూ నాయకులు మహేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో బీసీ ఇంటెలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, టి.చిరంజీవులు పాల్గొన్నారు.

### బంద్ విజయవంతం: ఆర్.కృష్ణయ్య

హిమాయత్‌నగర్: రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, గ్రామాల్లో బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ విజయవంతమైందని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. ఈ బంద్‌కు అన్ని పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతిచ్చాయని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో మీడియా సమావేశంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజీఆర్ నారగోని, కో%-%చైర్మన్ దాసు సురేశ్, కో%-%ఆర్డినేటర్ గుజ్జ కృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. స్కూళ్లు, కళాశాలలు, ఆర్టీసీ ఉద్యోగులు, 135 కులసంఘాలు, ప్రతి ఒక్కరూ బీసీ బంద్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. బీసీల ఆకాంక్షల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావాలన్నారు. 76 ఏళ్ల నుంచి బీసీలకు మోసం జరుగుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం లాగా, సాగర హారం, మిలియన్ మార్చ్ లాంటి కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. చట్ట సభల్లో తమ రిజర్వేషన్లు సాధించే వరకు తెగించి పోరాడుతాం అని స్పష్టం చేశారు.

# ఉద్యోగులే మా వ్యవస్థ



సీఎం విమర్శించారు. 'వాళ్ల (గత పాలకులు) కుటుంబంలో ఖాళీగా ఉన్నవారికి ఉద్యోగాలు (పదవులు) ఇచ్చారు. కరీంనగర్ ఎంపీగా ఓడిన వ్యక్తికి రెండు నెలల్లో, నిజామాబాద్ ఎంపీగా ఓడిన బిడ్డకు రోజుల వ్యవధిలోనే కొలువులు ఇచ్చారు. కానీ, రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న వాళ్లను నిలువునా ముంచారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగాల భర్తీని వేగవంతం చేశాం. ఏడాదిలోపే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్స్ ఉద్యోగాలను కూడా అవరోహణ క్రమంలో భర్తీ చేస్తున్నాం. మొన్న గ్రూప్-1, ఈరోజు గ్రూప్%-%2, త్వరలో గ్రూప్%-%3.. ఇలా భర్తీ చేస్తున్నాం. ఉద్యోగాలు సాధించిన వారిని తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములను చేస్తున్నాం. నిరుద్యోగుల జీవితాల్లో చీకటి రోజులు పోయి వెలుగు నిండాలి. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి వ్యవస్థ మాకు లేదు.. మీరే మా వ్యవస్థ. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్లు. మీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ%-%2047 విజన్‌కు అనుగుణంగా పనిచేయాలి. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలపాలి. రక్తాన్ని చెమటగా మార్చి మిమ్మల్ని ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. వారిపట్ల నిర్లక్ష్యం వహిస్తే మీ నెలవారీ జీతం నుంచి 10 నుంచి 15 శాతం కోతపెట్టి ఒకటోతేదీన వారి ఖాతాల్లో జమచేస్తాం. గత పాలకులు దోపిడీ చేసిన సొమ్మును పంచుకోవడంలో లొల్లి జరుగుతోంది. ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులే చెబుతున్నారు. రాష్ట్రంలో మళ్లీ సెంటిమెంట్‌ను రాజేసి అధికారంలోకి వచ్చేందుకు కుట్ర చేస్తున్నారు. అలాంటి వారిపట్ల అధికారులంతా జాగ్రత్తగ ఉండాలి. ప్రమాదాలు, ఫుడ్ పాయిజన్‌తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలి'అని సీఎం సూచించారు.

### మానవ వనరులను ఖాళీగా ఉండనీయం: భట్టి

రాష్ట్రంలోని మానవ వనరులను వృథాగా ఉంచలేమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బడికన్నా వెళ్లాలి... లేదా ఉద్యోగమన్నా చేయాలి అని స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు బడికి రావాలని, వచ్చిన ప్రతిబిడ్డ ఇంగ్లిష్ మీడియంలో చదువుకుని నైపుణ్యాలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే రోజు 783 మందికి గ్రూప్%-% 2 నియామక పత్రాలు అందించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాక్‌లో ప్రతి అంగుళం 'బ్రహ్మోస్' పరిధిలోనే..

## 'సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమే: రాజ్‌నాథ్ వ్యాఖ్య

## భారత్ వైపు కన్నెత్తి చూడొద్దని పాకిస్తాన్‌కు పరోక్షంగా హెచ్చరిక

## లక్నోలో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు సైన్యానికి అప్పగింత



లక్నో: రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌ను గట్టిగా హెచ్చరించారు. పాకిస్తాన్‌లో ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. భారత్‌పై మరోసారి కయ్యానికి కాలుదువ్వితే అసలు సినిమా చూపించక తప్పదని పరోక్షంగా తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణుల శక్తిసామర్థ్యాలు ఏమిటో ప్రపంచం చూసిందన్నారు. యుద్ధంలో భారత్ విజయం సాధించడం యాదృచ్ఛికం కాదని, అదొక అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌లో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులను రాజ్‌నాథ్ సింగ్ శనివారం సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నానాటికీ బలీయమైన స్వదేశీ శక్తిగా ఎదుగుతున్న భారత్‌కు ఈ క్షిపణులు ఒక ప్రతీక అని అభివర్ణించారు. బ్రహ్మోస్ అంటే కేవలం మిస్సైల్ కాదని, భారతదేశ వ్యూహాత్మక విశ్వాసానికి ఆధారమని చెప్పారు. త్రివిధ దళాలకు ఇదొక మూలస్తంభంగా మారిందన్నారు. "ఆపరేషన్ సిందూర్‌లో జరిగినదంతా ట్రైలర్ మాత్రమే. ఒక కొత్త పాకిస్తాన్‌ను భారత్ సృష్టించగలదని పాకిస్తాన్‌కు తెలిసొచ్చింది. కానీ, 'సమయం వచ్చినప్పుడు'.. ఇంతకంటే ఎక్కువ చెప్పాల్సిన అవసరం లేదు. మీరంతా తెలివైనవాళ్లని నాకు తెలుసు. చెప్పకుండానే అర్థం చేసుకోగలరు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

### రక్షణ రంగంలో స్వయం సమృద్ధి

ఆపరేషన్ సిందూర్ భారతీయుల్లో నూతన విశ్వాసాన్ని నింపిందని రక్షణ శాఖ మంత్రి ఉద్ఘాటించారు. ఈ విశ్వాసాన్ని ఇలాగే కొనసాగించడం మనందరి సమ్మిళిత బాధ్యత అని పిలుపునిచ్చారు. మన దేశ శక్తిని ప్రపంచమంతా గుర్తిస్తోందని, కలలను నెరవేర్చుకోగలమన్న విశ్వాసాన్ని బ్రహ్మోస్ క్షిపణులు మరింత బలోపేతం చేశాయని చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, మనకు అవసరమైన ఆయుధాలు, రక్షణ పరికరాలను మనమే తయారుచేసుకోవాలని సంకల్పించామని తెలిపారు. రక్షణ తయారీ రంగంలో పెరుగుతున్న మన విశ్వాసానికి, సామర్థ్యానికి బ్రహ్మోస్ మిస్సైల్స్ ఉత్పత్తి కేంద్రం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. లక్నో అంటే పార్లమెంట్ నియోజకవర్గం మాత్రమే కాదని, ఈ నగరం తన హృదయంలో ఉందని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాలతోపాటు ఆధునిక టెక్నాలజీ, పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా మారిందని ఆనందం వ్యక్తంచేశారు. లక్నోలో బ్రహ్మోస్ క్షిపణు లు ఉత్పత్తి కావడం చూస్తే ఒకనాటి స్వప్నం నేడు నెరవేరినట్లు తేటతెల్లమవుతోందని ఉద్ఘాటించారు. సహనం, కఠోర శ్రమ, అంకితభావానికి ఈ ప్రాజెక్టును ఒక ప్రతీకగా భావించవచ్చని వివరించారు. ఇక్కడ ప్రతిఏటా దాదాపు 100 క్షిపణులను ఉత్పత్తి చేయొచ్చని, వందలాది మందికి ప్రత్యక్షంగా ఉపా ధి లభిస్తుందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ యూనిట్ టర్నోవర్ రూ.3,000 కోట్లకు చేరుతుందని, తద్వారా జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి రూ.500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇచ్చాక బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..?:హరీష్



రెండు జాతీయ పార్టీలు బిసిలపై కపట ప్రేమ నటిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఉండాలని 2005లోనే కోరిన ఏకైక నేత కెసిఆర్ అని, రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారని, స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదని, ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు... బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదని అన్నారు. 'జితానీ ఆబాదీ ఉత్నా హక్' అని నినదించే రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు..? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గానీ, బండి సంజయ్ గానీ, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు గానీ ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని అడిగారు.

# బంద్‌తో ప్రధానికి కనువిప్పు కలగాలి

మాట్లాడుతూ.. బిసి సంఘాల బంద్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని అన్నారు. ఈ బంద్‌కు ఇతర పార్టీల మద్దత ును స్వాగతిస్తున్నామని తెలిపారు. బిసి రిజర్వేషన్లను తమిళ నాడులో అడ్డుకోనప్పుడు తెలంగాణలో అడ్డుకోవడం న్యాయ మా? అని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్ల అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని ప్రజలకు తెలుసని అన్నారు. కేంద్రం తలుచుకుంటే ఒక్కరోజులో చట్టరూపం దాల్చుతుందని పేర్కొ న్నారు. సంపూర్ణ బంద్ వల్ల ప్రధానికి కనువిప్పు కలుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బిసి రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



## చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కల్వకుర్తి అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ అఖిలపక్షం కేంద్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని వివిధ పార్టీ నాయకులు, బీసీ సంఘాలు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం కల్వకుర్తి మండల కేంద్రంలో చేపట్టిన బంద్ విజయవంతం చేశారు. బీఆర్ఎస్,బీజేపీ, కాంగ్రెస్,సీపీఐ, సీపీఎం, బీసీ అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలందరూ కలిసి బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని నిరసన తెలియజేస్తూ రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు బంద్‌కు సంఘీభావంగా స్వచ్ఛందంగా మూతపడ్డాయి.ఈ సమావేశానికి పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వైష్ణవి నాట్య సెంటర్ గురువు శ్రీమతి వైష్ణవి సాయినాథ్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, జతిస్వరం, భో శంభో, జతిస్వరం, దేవి స్తుతి, శ్రీ రామ చంద్ర కృతి, కళింగ నర్తన , శివ కౌత్వం, అమృతవర్షిణి, తిల్లాన, మంగళం అంశాలను మీనాక్షి, కృతి, మాయ, మీరా, వకుళ, లాస్య, తపస్య, అనైక, సుధకిరణ్, సుజనా, గాయత్రీ, డాక్టర్ రాజశ్రీ, శ్లోక, ఆర్య రెడ్డి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 % శాతం రిజర్వేషన్ కల్పించాలి

### బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 42%శాతం రిజర్వేషన్లు కల్పించాలని న్యాయ బందును బీసీ సంఘాల జేఏసీ నిర్వహించడం జరిగింది ఇట్టి బందుకు బస్టాండ్ వద్ద జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు చేపట్టిన దీక్షకు మద్దతుగా బ్లూ ఇండియా పార్టీ మద్దతు తెలుపుతూ పాల్గొనడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలు బీసీ బందులో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ 9 వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు రిజర్వేషన్లు అందించడమే మిగిలిపోయిందని దానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ చొరవ చూపి బిల్లును చేపట్టాలని బ్లూ ఇండియా పార్టీ ద్వారా డిమాండ్ చేయడం జరిగింది బీసీ ప్రధాని హయాంలో ఇది జరిగి తీరాలని దీనికోసం బిజెపి పార్టీ చొరవ చూపాలని తెలిపారు. లేదంటే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఈ కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రటరీ భూపాల్ అధికార ప్రతినిధి మధు భూంపల్లి సీనియర్ నాయకులు కుడిపూడి మహేష్ యువజన నాయకులు అఫ్రోజ్ ఖాన్, శంగటి రవితేజ బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు బిసి రచయిత పాపని నాగరాజు గౌడ్ పాల్గొనడం జరిగింది




## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 154 పూర్తి చేసుకుంది. 154 వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 3000 వేల మంది పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతంగా బిసి బంద్ శేరిలింగంపల్లి అధ్యక్షులు - వల్లెపు మాధవరావు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ చిరాకు ఇంటర్నేషనల్ స్కూల్ నుండి ర్యాలీగా కొత్తగూడ సిగ్నల్ వరకు బీసీ నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. కార్యక్రమాన్ని ఉద్దేశించి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వల్లేపు మాధవరావు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వము గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 42% రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. రిజర్వేషన్ అమలు కాకుండా గవర్నర్ మరియు రాష్ట్రపతి సహకరించాలని మరియు కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని గౌరవ పెద్దలు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈరోజు రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా తెరిసి ఉన్న షాపులను షట్టర్లు ను షాపులను బందు చేయించడం జరిగింది అని అన్నారు. బీసీలను అణిచివేత గురిచేయాలని ఓట్ల మిషన్గా బీసీలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని అన్ని రాజకీయ పార్టీల మద్దతు బీసీలకు ఉండాలని. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలోపు బీసీ రిజర్వేషన్ అమలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించి. కోర్టులో న్యాయం జరిగే విధంగా జడ్జిమెంట్ ఉండాలని మాధవరావు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్. బీసీ సంఘం సీనియర్ నాయకులు శివకుమార్. సీనియర్ నాయకుడు తిరుపతి యాదవ్ .హఫీజ్ పెట్ బీసీ సంఘం అధ్యక్షులు




నాయుడు. కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్. ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్. దుర్గారావు, శ్రీనివాసరావు. కొండల్ రావు. గోవింద్. నారాయణ మాధవరావు వెంకటేశ్వర్లు. ఖాదర్. మహమ్మద్ . వీరన్న. వేణు .రాజు తదితరులు పాల్గొన్నారు.

## బి సి జె ఎ సి ఆధ్వర్యంలో బి.సి బంధు సక్సెస్..

శేరిలింగంపల్లి వార్తమిర్రర్ :తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ జైఏసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీల ఆధ్వర్యంలో సంపూర్ణంగా బంధు జరిగింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి,రామచంద్రపురం లో బంద్ పాటించడం జరిగింది .బీహెచ్ఈఎల్ రామచంద్రా పురం బస్ డిపో ముందు ధర్నా, బంద్ పాటించడం జరిగింది. ఆర్టీసీ బస్సు డిపో నుండి ఒక్క బస్సు కూడా బయటకి వెళ్లలేదు. బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ ,సిపిఐ ,సిపిఎం మిగతా అన్ని పార్టీలు బంద్ కు పూర్తి మద్దతు తెలియజేసిన సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం విశ్వకర్మ సంఘం అధ్యక్షులైన కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొని ఆర్టీసీ డిపో ముందు రామచంద్రపురం రోడ్లను బీరంగూడ కమాన్ ఏరియాలో కూడా బంద్ పాటించడం జరిగింది. ఆర్టీసీ ఎంప్లాయిస్ మరియు రామచంద్రపురం బిసి అభిమానులు బీసీ బంధువులు నాయకులు బీసీ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని సంపూర్ణంగా బంద్ పాటించి విజయవంతం చేయడం జరిగింది. అన్ని పార్టీలకు నాయకులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు.బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ తప్పక సాధిస్తామని ఇబ్బందులు ఉన్న సక్సెస్ చేసినందుకు అన్ని పార్టీలకు ధన్యవాదాలు బీసీ నాయకులకు బీసీ జనాలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది కోర్టుల్లో అన్యాయం జరిగిన అసెంబ్లీలో జనగణన తర్వాత ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్ ఆమోదించి జీవో కూడా జారీ చేసిన హైకోర్టు కొట్టివేయడం జరిగింది సుప్రీంకోర్టులో కూడా చుక్కెదిరైనందున తప్పకుండా హక్కులు సాధించగలమని పోరాటం చేస్తామని పేర్కొన్నారు హైకోర్టులో బీసీలకు అన్యాయం జరిగింది మనకూ కోర్టులో అన్యాయం జరిగిందని మేం ఎంతో మాకు అంత రాజకీయ ఆర్థిక సామాజిక బడ్జెట్లో కూడా విద్య ఉద్యోగం వైద్యంలో అన్నింటా అన్ని విధాల న్యాయం జరిగే వరకు పోరాడుతాం.ఇది ప్రారంభం మాత్రమే తప్పకుండా పోరాటం చేస్తామని అన్ని హక్కులు సాధించుకుంటామని చట్టసభలలోను, సర్పంచ్ ఎన్నికలలో పాల్గొంటూనే న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.పటాన్ చెరు నియోజకవర్గం విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ మేమెంతో మాకు అంత, బీసీలకు జరుగుతున్న అన్యాయం అందరూ గమనించారు. శనివారం బందు సంపూర్ణం గా జరిగింది. ఇంతటితో ఆగదని ,పోరాటం పూర్తి



కాలేదని ఈ బందు ప్రారంభం మాత్రమే ఇక ముందు కూడా బీసీలు అందరు సహకరించాలని బంద్ కు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇక ముందు కూడా పోరాటం చేస్తామని రాజకీయ, విద్యా వైద్యం కోసంరాజకీయ సామాజిక అన్ని రంగాల్లోనూ ఆర్థికంగా న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని గంట పతంగా చెప్తూ అందరికీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ అందరు కూడా సహకరించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న మాట్లాడుతూ రాజ్యాంగంలో ఎక్కడ రిజర్వేషన్ 50% గుమించకూడదని లేదు తమిళనాడులో చేసింది అని ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే చట్టసభల్లోను స్థానిక ఎన్నికల్లో ఆర్థిక రాజకీయ సామాజిక మరియు అన్ని రంగాల్లో కూడా రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేసి న్యాయం చేయాలని బీసీ లందరూ ఈ పోరాటంలో పాల్గొనాలని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణమూర్తి చారి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, అయిలాపురంమాణిక్ యాదవ్, బి ఆర్ యస్,గోపి నగర్ అధ్యక్షులు హరిచారి, మియాపూర్ నర్సింగ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు సంగమ్మ, రాజేందర్ చారి, సాయి వెంకట హర్ష, శ్రీనివాస్ చారి, గణేష్ ,సత్యనారాయణ, మల్లేష్ ,వెంకటేష్, మహేష్ , అభిమానులు కార్యకర్తలు పాల్గొని బస్ డిపో ముందు ధర్నా కార్యక్రమం.. బందు సంపూర్ణంగా పాటించడం జరిగింది .

## బందు ఫర్ జస్టిస్ తెలంగాణ బంద్ ను, విజయవంతం చేసిన మన ఆలోచన సాధన సమితి (మాస్)

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

బీసీ జేఏసీ పిలుపుమేరకు నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ కు మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు పూర్తి మద్దతు తెలిపినందున 37 నియోజకవర్గాలలోని మన ఆలోచన సాధన సమితి సభ్యులకు బందును విజయవంతం చేయాలని కోరడం జరిగింది. తెల్లవారుజాము నుండి మాస్ సభ్యులు వివిధ నియోజకవర్గాలలోని ఆర్టీసీ బస్సు డిపో ముందు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కమిటీ సభ్యులతో బంద్ లో పాల్గొన అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు హైదరాబాదులోని పలు బస్ డిపోల ముందు, తెరిచి ఉన్న పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్ హోటల్స్, స్కూల్స్, మూసివేపించి బంద్ విజయవంతానికి కృషి చేశారు ఈ కార్యక్రమంలో మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, పూస నరసింహ బెస్త, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ జి, కోరంగి దుర్గారాణి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోదా మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్సెక్రటరీలు నక్క కాశీనాథ్ నేత, చుక్కల సత్యనారాయణ, వడ్డేపల్లి దశరథ సాగర్ వడ్డేపల్లి దశరథ సాగర్, మాస్




నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మరియు బీసీ కులాలలోని మేధావులు, విద్యావేత్తలు, కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది..

## కొలను రామకృష్ణారెడ్డి పాఠశాల విద్యలో మౌలిక వసతుల కల్పనలో నిత్య కృషివలుడు .... డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం అనంతారం జడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయులు కొలను రామకృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందిన కొలను రామకృష్ణారెడ్డి నీ శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని వారు ఉద్యోగ నిర్వహణలో వారు చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయని అన్నారు విద్యార్థుల భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడంలో విద్యార్థులకు బోధించిన పాఠశాలలో పాటు ఆయన విద్యార్థులకు అందించిన సేవలు సూచనలతో ఎంతో విద్యార్థులకు ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తుందని అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో అహంకారం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్య అధికారులు, అనంతారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందే - మేమెంతో మాకు అంతే వాటా కావాలి.

### పోచంపల్లి లో బిఆర్ఎస్ బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిరాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ కు మద్దతుగా పోచంపల్లి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బిసి సంఘాల నాయకులు, పలు కుల సంఘాల నాయకులు పాల్గొని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బంద్ ను విజయవంతం చేశారు నాయకులు మాట్లాడుతూ బీసీలు ఎప్పటికైనా మేల్కొని తమ హక్కులు సాధించుకోవాలని బీసీ లోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా న్యాయం చేకూరాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు స్థానిక ఎన్నికలకు పోయే సమస్య లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ యాదవ్, ఫిలాయిపల్లి సర్పంచ్ హరీష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ విశ్వనాథం గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు సాగర్, మహేష్, మధు గౌడ్, సీనియర్



నాయకులు మల్లేష్ గౌడ్, బాల నరసింహ, తదితర నాయకులు పాల్గొన్నారు

# రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్న బీజేపీ

### ::: సీపీఎం



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి 42 శాతం బీసీ బిల్లును అమలు చేయాల్సిన బీజేపీ రాష్ట్రంలో రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారి ఐలయ్య లు ఆరోపించారు. శనివారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం చట్టం చేయకుండా బిజెపి అవలంబిస్తున్న విధానాలపై తెలంగాణ బంద్ సందర్భంగా సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో దొడ్డి కొమురయ్య భవన్ నుండి బస్టాండ్, రామగిరి, శివాజీ నగర్, పెదగడియారం, ప్రకాశం బజార్ ,మీదుగా కలెక్టరేట్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీకి తెలంగాణలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు ఇక్కడ బీసీ బిల్లుకు మద్దతు తెలుపుతూనే కేంద్రంలో బీసీ బిల్లు అమలు కాకుండా ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు అమలు కోసం కులగణన చేసి, అసెంబ్లీ తీర్మానం చేశారని, ఆర్డినెన్స్ జారీ చేసిందని, చివరికి జీవో జారీ చేసిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ ఉండడం వల్ల బిల్లు అమలు కావడం లేదన్నారు. బిల్లును ఆమోదించాల్సిన గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంటు పై బిజెపి ప్రజా ప్రతినిధులు ఒత్తిడి చేసి అమలు చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బిజెపి ద్వంద వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో బీజేపీ నాయకులను ప్రజలు అడ్డుకుంటారని చెప్పారు. ఇప్పటికైనా బీసీ బిల్లు అమలు కోసం బిజెపి ప్రజా పతినిధులు చొరవ చూపాలన్నారు. బీసీ జేఏసీ చేపట్టిన బందు ఎవరు శత్రువు ఎవరు మిత్రుడు నిర్ణయించుకోకుండా పోరాటం ఎవరి మీద చేస్తున్నారు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు రిజర్వేషన్లను రాకుండా అడ్డుకుంటున్నది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అని స్పష్టంగా తెలుస్తున్న వారితో కలిసి పోరాటాలకు సిద్ధపడటం సరైనది కాదని అన్నారు బందు నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యాపార సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాలు సంపూర్ణంగా విజయవంతం అయిందని ఈ బంధు తోనైనా బిజెపికి కనువిప్పు కలగాలని 42 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేశారు ఉదయం ఐదు గంటలకు ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులు బయటకు రాకుండా అడ్డుకొని నిరసనలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, బండా శ్రీశైలం పాలడుగు నాగార్జున ప్రభావతి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం గంజి మురళీధర్ పుచ్చకాయల నర్సిరెడ్డి కొండా అనురాధ నల్లగొండ మండల కార్యదర్శి నలపరాజు సైదులు పట్టణ మండల కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కుంభం కృష్ణారెడ్డి అవుట రవీందర్ కొండ వెంకన్న దండెంపల్లి సరోజ పాక లింగయ్య బోల్లు రవీంద్ర కుమార్, సలివోజు సైదాచారి గుండాల నరేష్ ఆవురేష్ మారయ్య పల్లె నగేష్ వెంబడి వెంకన్న మన్నె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బీసీల బంద్ సంపూర్ణం, ప్రశాంతం.....బంద్ లో అఖిలపక్షం

## మూతపడ్డ విద్యా, వ్యాపారసంస్థలు

## స్థంభించిన ఆర్టీసీ బస్సుల సేవలు

## బిజెపిది శిఖండి పాత్ర.. జూలకంటి రంగారెడ్డి




మిర్యాలగూడ అక్టోబర్ 18:-( వార్త మిర్రర్) 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీసీ సంఘాల జేఏసీ శనివారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా మిర్యాలగూడలో బంద్ ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగింది. తెల్లవారుజామునే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ ఎంపీపీఐయు పార్టీలు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, వడ్డెర సంఘం మద్దతు తెలిపాయి. దీంతో ఆర్టిసి బస్ డిపోలో బస్సులు నిలిచిపోయాయి. బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు కొంత ఇబ్బంది పడ్డారు. వ్యాపార, విద్యాసంస్థలు, హెూటల్లు, పెట్రోల్ బంకులు, బ్యాంకులు, స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు వేరువేరుగా ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను బీసీ జేఏసీ కోకన్వీనర్ చేగోండి మురళి యాదవ్ ఆధ్వర్యంలో మూసి వేయించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు సామాజిక సేవకులు డాక్టర్ జె.రాజు, వీ.వెంకటేశ్వర్లు, ఎం.రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, టి.రామ్మూర్తి, దేశిరామ్ నాయక్, గోవర్ధన, అరుణ, కృష్ణయ్య, నాగేశ్వరరావు నాయక్, సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు, ఎంసిపిఐయు నేత వస్కుల మట్టయ్య, చిరుమరి కృష్ణయ్య, రామలింగయ్య యాదవ్, మెరుగు రోశయ్య, బంటు రమేష్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, ఎండి షోయబ్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె.రాజు, నాగేశ్వరరావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బీసీ సంఘాల నాయకులు తిరుమలగిరి అశోక్, నాగేశ్వరరావు యాదవ్, జయరాజ్, మహేష్ గౌడ్, చిరంజీవి, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, బంటు నాగరాజు, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు బిజెపిది శిఖండి పాత్ర......మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి రంగారెడ్డి42 శాతం బీసీ బిల్లును అమలు చేయాల్సిన బీజేపీ రాష్ట్రంలో శిఖండి పాత్ర పోషిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇక్కడ బీసీ బిల్లుకు మద్దతు తెలుపుతూనే కేంద్రంలో బీసీ బిల్లు ఆమోదం కాకుండా ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలు కోసం కులగణన చేసి, అసెంబ్లీ తీర్మానం చేశారని, ఆర్డినెన్స్ జారీ చేసిందని, చివరికి జీఓ జారీ చేసిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ ఉండడం వల్ల బిల్లు అమలు కావడం లేదన్నారు. బిల్లును ఆమోదించాల్సిన గవర్నర్, రాష్ట్రపతిపై, పార్లమెంటులో బిజెపి ప్రజా ప్రతినిధులు ఒత్తిడి చేసి అమలు చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బిజెపి ద్వంద వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో బిజెపి నాయకులను ప్రజలు అడ్డుకుంటారన్నారు. ఇప్పటికైనా బీసీ బిల్లు అమలు కోసం బిజెపి ప్రజా పతినిధులు చొరవ చూపాలన్నారు.

# తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కు మద్దతునిచ్చిన రాయికల్ బిజెపి పట్టణ శాఖ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18 : బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కొరకు తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు పరుస్తామని రాష్ట్ర వ్యాప్తంగా సర్వేను నిర్వహించి బీసీలు 56% శాతం ఉన్నట్లుగా ప్రతిపాదనలు చూపించి బీసీలకు 42 శాతం వాటాను వర్తింప చేస్తామని కపట వాగ్దానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందులో బీసీల పేరుతో అన్యమతస్తులను బీసీలుగా పరిగణలోకి తీసుకొని అక్రమంగా వారిని బిసి కోటాలో పొందుపరిచి ఈరోజు బీసీల హక్కులను కాలరాస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆకృత్యాలను ప్రజలు గమనించాలని రాజ్యాంగబద్ధంగా బీసీలకు చెందాల్సిన నిజమైన హక్కులను 42% వారికే చెందాలని రాజ్యాంగబద్ధమైన 42% శాతం బీసీ వాదనకై భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని అక్రమంగా అన్యమతస్తులను చేర్చడం విరుద్ధమని తెలుపుతూ బీసీల కోసం ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ బీసీల పక్షాన ఉంటుందని బీసీల కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి తెలిపారు...ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కూనరపు భూమేష్ ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, అల్లె నరసయ్య, చందా రమేష్, వాసం నరసయ్య, తోకల శంకర్, బొడుగం, శ్రీకాంత్ రెడ్డి, బుర్ల గోపి, మూగల రవి తేజ, గుడికందుల ప్రతాప్, ఎలిగతి చంద్ర శేఖర్, కట్కం కిషోర్, భారతీయ జనతా పార్టీ నాయకులు ఫోటో, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్...

చందా నగర్ వార్త మిర్రర్ : రాత్రి వేళలో తాళాలు ఉన్న ఇంటినే టార్గెట్ చేసుకొని దొంగతనాలు కు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసిన చందానగర్ పోలీస్ పోలీసులు. వివరాలకు వెళ్తే ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇండ్లల్లో దొంగతనాలు, బైకు దొంగతనాలు చేస్తున్న ఓ వ్యక్తిని చందానగర్ పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకుని కేసును ఛేదించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో పోలీసులు వివరాలను వెల్లడించారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామానికి చెందిన ముద్దంగి భీమేష్ ఇళ్ల తాళాలను పగలగొట్టి ఇళ్లలో దొంగతనాలు చేయడంతోపాటు ద్విచక్ర వాహనాలను సైతం దొంగిలిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 18వ తేదీన అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్న భీమేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అతను చేసిన నేరాలను అంగీకరించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం, 2 మోటార్ సైకిళ్ల దొంగతనానికి అతను పాల్పడ్డాడు. అలాగే దుండిగల్, మక్తల్, చైతన్యపురి, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లోనూ ఇళ్ల దొంగతనాలు, బైక్ దొంగతనాలకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు అతని నుంచి 2 మోటార్ సైకిళ్లు, 8 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని అతన్ని రిమాండ్‌కు తరలించారు. భీమేష్ గతంలో మొత్తం 42 కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడని పోలీసులు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చందానగర్ క్రైమ్ సిబ్బందిని మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీ అభినందించారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 18 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం పిఏ సి ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తాళ్ల సింగారం,మాదోళ్ల గూడెం,ఎస్ లింగోటం, నేలపట్ల, వరి ధాన్యం కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని రాళ్లు మట్టి పెడలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. తేమశాతం 17 లోపు వచ్చేటట్టు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూ బి గ్రేడ్ ధాన్యానికి రూ 2369 మద్దతు ధర ప్రభుత్వము చెల్లించుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ముత్యాల నాగరాజు,అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్, మార్కెట్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,సంఘ డైరెక్టర్లు బోరం నర్సిరెడ్డి,దుర్గ కృష్ణ, చిన్నగోని అంజయ్య గౌడ్, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, ఏఎంసీ డైరెక్టర్లు సంజీవరెడ్డి,ఢిల్లీ చంద్రకళ,మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, ఎక్స్ ఎన్ పి టి సి లో బి కృష్ణారెడ్డి, సిహెచ్ వెంకటేశం,గిర్కాటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి, ఎస్ రామ్ రెడ్డి, తూర్పునూరి మల్లేష్ గౌడ్, బుడిగే ఆనంద్ గౌడ్,లింగస్వామి,వై రమేష్, కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు...

# చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి



మిర్యాలగూడ , అక్టోబర్ 18:- (వార్త మిర్రర్) గుర్తు తెలియని వృద్ధుడు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు శనివారం తెలిపారు. సుమారు 65-70 ఏళ్ల వయసు గల వృద్ధుడు గత కొంతకాలంగా బస్టాండ్ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ ఉంటూ గత నెల 7న అస్వస్థకు గురై అపస్మారస్థితిలో ఉండగా చుట్టుపక్కల వారు చూసి 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 14న మరణించాడని ఎస్ఐ రాంబాబు తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మార్చురీ గదిలో ఫ్రీజర్ లో ఉంచనైనది. అతని వివరాలు తెలిసిన వారు ఫోన్ నంబర్స్ సిఐ 8712670150ఎస్ ఐ9966 498185 తెలపాలన్నారు.



# బీసీ రిజర్వేషన్ బంద్ ప్రశాంతం

## వేలాది మందితో ఎమ్మెల్యే బిఎల్ఆర్ భారీ బైక్ ర్యాలీ

మిర్యాలగూడ, అక్టోబర్ 18:- (వార్త మిర్రర్) స్థానిక సంస్థల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ కోసం నిర్వహిస్తున్న బంధుకు మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌పిలుపు మేరకు మిర్యాలగూడ నియోజకవర్గశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ఆధ్వర్యంలో శనివారం వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ నాయకులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బంధును విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సామజిక న్యాయాన్ని అందించాలనే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్య సాధనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బలమైన సంకల్పంతోదేశంలోనే మొట్టమొదటి సారి సంపూర్ణ కులగణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక జిఓ తీసుకొ రావడం జరిగిందన్నారు .రాష్టంలో వెనుకబడిన వర్గాలకు సామజిక న్యాయం అందించే వరకు మా ప్రజా ప్రభుత్వం పోరాడుతుందని తెలియజేసారు. బందుకు మద్దతుగా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, కుల సంఘాల నాయకులకు, వ్యాపారస్థులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# ఉమ్రా వెళ్లే వారి వీడ్కోలులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సన్మానం

మిర్యాలగూడ , అక్టోబర్ 18:-( వార్త మిర్రర్) ఉమ్రా చేసేందుకుమక్కా యాత్ర విజయవంతం కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం రాత్రి బంగారిగడ్డ మదర్స అమీనా లిల్ బనాత్ లో ఉమ్రా యాత్రకు వెళ్లే ముఫ్తీ ఇమ్రాన్, మౌజన్ ఇస్హాక్, హాఫిజ్ షాకిర్, అశ్ఫక్, ఇస్మాయిల్ లను శాలువా పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సంప్రదాయాలలో మక్కా యాత్ర చాలా పవిత్రమైనదని ప్రతి ఒక్కరు యాత్ర చేయాలని ప్రయత్నిస్తారని తెలిపారు. అందరికి అవకాశం దొరకదని అవకాశం వచ్చినవారు యాత్రను విజయవంతంగా చేసుకొని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంతోషాలతో ఉండే విధంగా ప్రార్థనలు చేయాలని కోరారు. ముఖ్యంగా అందరూ సోదర భావంతో మెలిగే విధంగా ప్రత్యేక ప్రార్థనలు చేయాలన్నారు. దేవుడు అవకాశం ఇస్తే తాను కూడా మక్కా యాత్రను పూర్తి చేసుకుంటానన్నారు. కార్యక్రమంలో మౌలానా ఎండి. వలిఉల్లా, ఖారీ నిజాముద్దీన్, మౌలానా యాసిర్, ముఫ్తీ నాసిర్ హుస్సేన్, మౌలానా మన్నాన్, ఖదీర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ కౌన్సిలర్ షేక్ జావేద్, దేశీడి శేఖర్రెడ్డి, షేక్ అజ్హరుద్దీన్.ఎండి ఇలియాజ్, నాయకులు ఎండి.మొయిజ్, ముఫ్తీ ఇస్హాక్ సలీం, పాషా మర్కజ్, ఇంతియాజ్, మోహ్సిన్, అహ్మద్ చావుష్ పాల్గొన్నారు.



# బీసీ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఓయులో బీసీ బంద్

## సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 18.... బీసీ స్టూడెంట్స్ జేఏసీ

బీసీ జేఏసీ బంద్ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో బీసీ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో బంద్ నిర్వహించారు. అనంతరం యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బీసీ స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమంలో బీసీ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ రిజర్వేషన్ ల వ్యతిరేకుల దిష్టి బొమ్మను దగ్ధం చేసినారు. బీసీ లకు న్యాయబద్ధంగా జనాభా ప్రాతిపదికన రావలసిన హక్కులను సాధించేవరకు తాము పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీల రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగం 9 వ షెడ్యూలులో చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరో తెలంగాణ ఉద్యమ తరహా ఉద్యమం వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ లో బంద్ ప్రశాంతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో స్వచ్ఛందంగా వ్యాపారులు బందును పాటించారు. ఇట్టి బంధు కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా బందును పాటించగలరని, బీసీ సంఘ నాయకులు, అన్ని పార్టీల నాయకులతో కలిసి బైక్ ర్యాలీతో పట్టణంలోని అన్నీ కూడాలలో బీసీల యొక్క 42% స్వచ్ఛందంగా బంద్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ అధ్యక్షులు సామల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి విజయ్, బీసీ జేఏసీ నాయకులు అన్ని పార్టీ ల ప్రజా ప్రతినిధులు. మాజీ కౌన్సిలర్లు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.



## బీసీ బంధ్ లో పాల్గొన్న ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 18.... రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపు ఇవ్వడం వల్ల అందుకు ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ కూడా ఆర్టీసీ లో ఉన్నటువంటి కార్మికులు పూర్తిగా మద్దతు తెలపడం జరిగింది.100 శాతం బందుని సక్సెస్ చేయడం జరిగింది వాస్తవానికి బిజెపి ప్రభుత్వం కావాలని బీసీల జీవితాలతో ఆడుకుంటుంది కాబట్టి ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం షెడ్యూల్ 9 పొందుపరిచి పార్లమెంట్లో బిల్లు పెడితే తప్పకుండా వారికి న్యాయం జరుగుతుంది రాజ్యాంగంలో కలిపి తినడం హక్కుల్ని ఇప్పుడున్న ప్రభుత్వాలు కాలరాస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు గాని భావించాల్సి వస్తుంది.కాబట్టి శుక్రవారం బందు సంపూర్ణంగా జరిగింది. దీనికి ఆర్టీసీ కార్మికులు పూర్తి మద్దతు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమాల్లో సుద్దాల సురేష్, డి. రామచందర్,సిహెచ్ సంపత్,కుమార్, రేణుక, స్వరూప,రూప కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్లు కావాలి వేసిన తర్వాత పాడు చేయాలి...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బాపు నగర్ లో 20 రోజుల క్రితమే వేసిన రోడ్లో స్థానికులు నిర్మిస్తున్న అక్రమ భవనాలు వల్ల అల్లకల్లోలం అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇష్టం సారంగా భవనాలు నిర్మిస్తున్న యజమానులు రోడ్డుపై, కంకర ఇసుక వేసి భ్రష్టు పట్టిస్తున్నారని అక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం సమయంలో పాఠశాలకి కళాశాలకి ఉద్యోగాలకి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాళ్ళ భాషలో వ్యక్తం చేశారు. బాపునగర్ లో ఉన్న నాయకులు, వార్డ్ మెంబర్లు కొద్దిగా దీన్ని గమనించి తక్షణమే సమస్యకు పరిష్కారం చేయాలని వారు కోరారు. ఇకనైనా ఇటువంటి దుస్థితి మళ్లీ రాకూడదని వారు నిర్మిస్తున్న నిర్మాణం వల్ల రోడ్డు రోడ్లు డ్యామేజ్ అవ్వడం ఏ మాత్రం సరికాదు అని వాళ్ళు వాపోతున్నారు. ఇకనైనా ఈ సమస్యపై ఉన్నత అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు దృష్టి పెట్టి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బీసీల తెలంగాణ బంద్...



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 18

తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బీసీ యువజన సంఘం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ,బీసీ జాక్ నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్ ,బీసీల బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండి గారి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి,మహనీయుల విగ్రహాలకు పూలమాల లేసి నివాళులర్పించుకుంటూ వలిగొండ రోడ్డు నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ గా నడుచుకుంటూ వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి మరియు మహిళా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌కు మద్దతు తెలిపారు.బీసీ సమాజానికి రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం మరియు 42% రిజర్వేషన్ల అమలుకు బీసీ జేఏసీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా బొంగు జంగయ్య, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మునుకుంట్ల సత్యనారాయణ ,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆదిముల శంకర్,బీసీ యువజన సంఘం జిల్లా సెక్రటరీ సిలివేరు శ్రీను,బీసీ సంఘం డివిజన్ ప్రెసిడెంట్ బండి గారి వెంకట్, బీసీ బిసి సెల్ ఐటి కన్వీనర్ అన్నెబోయిన సూర్య,వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘం ల నుండి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే ఎమ్మార్పీఎస్మందకృష్ణఅన్నగారికిప్రత్యేకమైనధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడమే పరిష్కారం

**బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలి**

**బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి బీజేపీ విధానాలు నశించాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**



దేవరకొండ అక్టోబర్ 18 వార్త మిర్రర్ :బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జె.ఎ. సి బంద్ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలో వ్యాపార, ప్రజా రవాణా, విద్య, బ్యాంకింగ్ అన్ని రకాల సముదాయాలను సిపిఐ ఆధ్వర్యంలో బంద్ బందు నిర్వహించి అనంతరం 167 వ జాతీయ రహదారిపై జరిగిన బంద్ లో పాల్గొని ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.......బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యుల్లో చేర్చాలని, బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలని బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సిపిఐ,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,పందుల యాదయ్య,నీలా వెంకటయ్య, డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, పాత్లావత్ గోపి, లింగంపల్లి వెంకటయ్య, జూలూరి జ్యోతిబస్,తోటపల్లి నగేష్, ఎండి మైనొద్దీన్,ఏషామోని మల్లేష్,శ్రీపతి భూపాల్ రెడ్డి, ఎరుకలి పుల్లయ్య,కాటం గోవర్ధన్,మద్ది,మావిళ్ల వెంకటయ్య, సతీష్,దాసరి రమేష్,తదితరులు వున్నారు

# బీసీ బిల్లులు ఆమోదింపజేసి, బీజేపీ నేతలు చిత్తశుద్ధి చాటుకోవాలి

**బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ అక్టోబర్ 18 వార్త మిర్రర్ :టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు నేడు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన "బీసీ బంద్" కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం.రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు.బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి.భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది. ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో బీసీల బంద్ విజయవంతం...

**ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 18బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ తో బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చౌటుప్పల్ మండల కేంద్రంలోని అఖిలపక్ష సంఘాలతో కలసి ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు బీసీ బంద్ లో ఎమ్మార్పియస్ భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్ల సాధనకై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతునిస్తుందని బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారని సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలి అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డి ని ఈ విషయంలో అభినందిస్తున్నామన్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను కల్పిస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఆ విషయం కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులోనే ఉంది.బీసీల స్థితిగతులపై పరిపూర్ణ అంశాలతో రిజర్వేషన్లు కేటాయించిన ప్రాధాన్యతను వివరించే 15000 పేజీలతో కూడిన ఫైల్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకందించింది.కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బీజేపీ పెద్దలు చొరవ చూపాలి. బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది. బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర పెద్దలు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి.తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ 42% బీసీ ల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి.50% అనే రిజర్వేషన్ల నిబంధన తొలిగిపోతే ఎస్సీ ఎస్టీ బీసీ లకు జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల పెంపు జరుగుతుంది. సామాజిక న్యాయం దక్కుతుందని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనలో బీసీలందించిన సహకారం, భాగస్వామ్యం మేము మర్చిపోలేము, కావున 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటంలో ఎమ్మార్పీఎస్ భాగస్వామ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు అఖిలపక్ష సంఘాలతో పాటు ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం మాదిగ,తాళ్ల సింగారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ మాదిగ, జర్నలిస్ట్ పోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి మాదిగ, సీనియర్ నాయకులు చింతల సాయిలు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# తొక్కిసలాట తర్వాత కర్ణాటక కేబినెట్ కీలక నిర్ణయం.. రూ.2350 కోట్లతో ఇంటర్నేషనల్ స్టేడియం

బెంగుళూరు సమీపంలోని ఆనేకల్ తాలూకాలో భారీ స్టేడియం నిర్మించనున్నారు. సుమారు రూ.2,350 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయాన్ని నిర్మించడానికి కర్ణాటక మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. ఈ వివరాలను కేబినెట్ మీటింగ్ తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ వెల్లడించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాట సంఘటన తరువాత, బెంగళూరులోని ఎం.చిన్నస్వామి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సామర్థ్యం, భద్రతపై తీవ్ర అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో గురువారం (అక్టోబర్ 16) జరిగిన కర్ణాటక మంత్రివర్గం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరు నగరంలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయం నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.బెంగుళూరు జిల్లాలోని ఆనేకల్ తాలూకాలో ఈ భారీ ప్రాజెక్టును నిర్మించనున్నారు. సుమారు రూ.2,350 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయాన్ని నిర్మించడానికి మంత్రివర్గం గురువారం ఆమోదించింది. ఈ వివరాలను సమావేశానంతరం మంత్రి హెచ్.కె. పాటిల్ వెల్లడించారు. ఇండ్లవాడి గ్రామంలోని సూర్యనగర్ నాల్గవ దశ విస్తరణలో మొత్తం 75 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టేడియం నిర్మించాలని గృహనిర్మాణ శాఖ ప్రతిపాదించింది. దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్ణాటకలో మైసూర్, తుమకూరులలో నిర్మాణంలో ఉన్న స్టేడియంల తర్వాత, ఇది రాష్ట్రంలో మూడవ అంతర్జాతీయ స్టేడియం కానుంది. గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. కొత్తగా నిర్మించబోయే ఈ స్టేడియం 80,000 మంది ప్రేక్షకుల కెపాసిటీ కలిగి ఉంటుంది. అంతేకాకుండా, ఇది 24 ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలకు అవసరమైన సౌకర్యాలను కలిగి ఉంటుంది. అదనంగా 3,000 సీట్ల కెపాసిటీ గల ఒక అసెంబ్లీ హాల్ కూడా నిర్మించనున్నారు. ఇంటర్నేషనల్ లెవల్ సౌకర్యాలతో ఇది దేశంలోనే అతి పెద్ద క్రీడా సముదాయాల్లో ఒకటిగా నిలవనుంది. బెంగుళూరులో ప్రస్తుతం ఉన్న ఎం. చిన్నస్వామి స్టేడియం కేవలం 38,000 మంది ప్రేక్షకులను మాత్రమే అనుమతించగలదని గృహనిర్మాణ శాఖ డాక్యుమెంట్లు పేర్కొంటున్నాయి. చిన్న నగరాలు కూడా దీనికంటే పెద్ద స్టేడియంలను కలిగి ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ గెలుపు తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11